www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 17 ఫిబ్రవరి 2023

20న ఎలుకల నివారణ మందు పంపిణీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద ఈ నెల 20 న సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా ఉచితంగా ఎలుకల మందు రైతులకు పంపిణీ చేస్తామని మండల వ్యవసాయ అధికారి బి.రవి గురువారం తెలిపారు. ఈ మేరకు ఎలుకలు మందు పంపిణీ, మందు వినియోగించడం లో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. చిరు పొట్ట దశలో ఎక్కువగా ఎలుకలు దాడి చేసి పంట నాశనం చేస్తాయన్నారు. వాటిని సామూహికంగా నిర్మూలించాలన్నారు. ఫిబ్రవరి 20న ఉదయం 9 గంటల నుంచి ఆర్‌బికెల్లో సామూహిక ఎలుకల నిర్మూలనా కార్యక్రమం నిర్వహించి రైతులకు ఎర మందు తయారు చేసి ఇవ్వాలని గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలియజేశారు. రైతులు అందరూ నూకలు, నూనె ఏర్పాటు చేసుకుని ఎలుకలమందు ఉపయోగించు కోవాలని రవి తెలిపారు.

వైసిపి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించింది

- రోడ్ షోలో టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి, సామర్లకోట

సహజ సంపదను దోచేస్తూ, ధరలను పెంచుతూ, కుంభకోణాలు చేస్తూ వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించిందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తూర్పు గోదావరి, కాకినాడ జిల్లాల్లో గురువారం ఆయన పర్యటించారు. జగ్గంపేట, పెద్దాపురం నియోజకవర్గాల్లో రోడ్ షో నిర్వహించారు. పెద్దాపురం డైలీ మార్కెట్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలో ఒక సైకో పాలనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాడు విభజన కష్టాల్లో సైతం విద్యుత్ ఛార్జీలు పెరగలేదని, నేడు ఏడుసార్లు విద్యుత్ ధరలు పెంచారని చెప్పారు. వైసిపి పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు అన్నీ భారీగా పెరిగాయన్నారు. 48 రకాల పన్నులు వేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గోదావరి జిల్లాలో కూడా ఇసుక ఎందుకు దొరకడం లేదో ప్రజలు గమనించాలన్నారు. పోలవరం ప్రాజెక్టును గోదాట్లో కలిపేశాడన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు వెనక్కి పోయాయని, భారీగా ఉపాధి అవకాశాలు తగ్గడంతో యువత వేరే రాష్ట్రాలకు వలస పోతున్నారన్నారు. మళ్లీ ఉద్యోగాలు రావాలంటే టిడిపి తోనే సాధ్యమన్నారు. కేంద్రం రెండున్నర లక్షల ఇళ్ల మంజూరు చేస్తే నాలుగేళ్లలో జగన్ 823 ఇళ్లు మాత్రమే కట్టించారని, పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో రాష్ట్రంలో రూ.6 వేల కోట్ల అక్రమాలు చేశారని విమ ర్శించారు. కాకినాడ ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో బియ్యం మాఫియా నడుస్తోంద న్నారు. కాకినాడ పోర్టు భూములు రాయించుకున్నారన్నారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత వీళ్ల తోకలు కట్ చేస్తానని హెచ్చరించారు. పెద్దాపురంలో ఎంఎల్‌ఎ చిన రాజప్ప రూ.1500 కోట్లు ఖర్చు పెట్టి అభివృద్ధి చేశారని, ఇక్కడ ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలూ ఆయన డిప్యూటీ సిఎంగా ఉండి కట్టించినవేనన్నారు. వైసిపి వచ్చిన తర్వాత సామర్లకోట షుగర్ ఫ్యాక్టరీ మూతపడిందన్నారు. ఇళ్ల స్థలాల్లో పెద్దఎత్తున అవినీతి జరిగిందని ఆరోపించారు.

పెద్దాపురం రోడ్డు షోలో పాల్గొన్న జనసందోహం... (ఇన్‌సెట్‌లో) ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు

కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం

టిడిపి స్థాపించినప్పటి నుంచి కార్యకర్తలే పార్టీకి బలమని చంద్రబాబు అన్నారు. జగ్గంపేటలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని పార్టీ పురోగతి కంటే జగ్గంపేటలోని ఒక ప్రత్యేక స్థానం ఉంద న్నారు. 2500 మంది కార్యకర్తలు జ్యోతుల నెహ్రూ కను సన్నల్లో క్రమశిక్షణగా మెలుగుతున్నారని అభినందించారు. ప్రతి గ్రామంలో 25 నుంచి 30 కుటుంబాలకు సాధికార సారధిగా కార్యకర్తలు మారాలన్నారు. కార్యక్ర మంలో మాజీ హోమ్ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, బండారు సత్యనారాయణ, చిక్కాల రామచంద్రరావు పాల్గొన్నారు. మూడోసారి కూడా పెద్దాపురం ఎంఎల్‌ఎ టికెట్ చినరాజప్పకే ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు. తొలుత పెద్దాపురంలో చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. జగ్గంపేట నుండి ప్రారంభమైన చంద్రబాబు యాత్ర పెద్దాపురం గుర్రాల పార్క్ సెంటర్ వద్దకు వచ్చేసరికి క్రేన్లతో గజమాలను వేశారు. అనం తరం గుర్రాల పార్క్ సెంటర్ నుండి దర్గా సెంటర్ మీదుగా పెద్దాపురం డైలీ మార్కెట్ రోడ్డులో బహిరంగ సభను ఏర్పాటు చేశారు. అనంతరం సామర్లకోట ప్రసన్నాంజనేయ స్వామి గుడి వద్ద పట్టణ అధ్యక్షులు అడబాల కుమార స్వామి, కార్యకర్తలు నాయకుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి రైల్వే స్టేషన్ సెంటర్ మీదుగా దక్కన్ షుగర్ ఫ్యాక్టరీ గెస్ట్‌హౌస్‌కు చేరుకున్నారు. చంద్రబాబు సభకు హాజరయ్యేందుకు పిఠాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎస్‌విఎస్ ఎన్.వర్మ ఆధ్వర్యంలో సుమారు 3 వేల మంది టిడిపి నాయకులు, కార్యకర్తలు బైకులపై ర్యాలీగా తరలి వెళ్లారు.

హక్కుల కోసం అలుపెరుగని పోరాటం

- అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలో వివిధ రాష్ట్రాల ప్రతినిధులు

ప్రజాశక్తి-అమలాపురం

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలు పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో హౌరాలో రెండవ రోజు ప్రారంభమయ్యాయి. గురువారం జ్యోతిబసు నగర్లో జరుగుతున్న ఈ మహాసభకు పలు రాష్ట్రాల నుంచి హాజరైన ప్రతినిధులు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నామని, ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని, భూమిలేని పేదలకు న్యాయం చేయాలని, అర్హులైన పేదలందరికీ న్యాయం చేయాలని చేస్తున్న పోరాటాల ఫలితంగా పలు రాష్ట్రాల్లో ప్రభుత్వాల్లో కదలిక వస్తున్నాయని తెలిపారు.

పేదల భూములు లాక్కుంటున్న ప్రభుత్వం : ఎపి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయని, అక్కడ అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండూ బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి నాగరాజు తెలిపారు. సంఘం ఆధ్వర్యాన 11 రకాల అంశాలపై తాము పోరాటం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో పరిశ్రమల కోసం భూములు లాక్కుం టున్నారని, దీనివల్ల ఎక్కువమంది పేదలు భూమి కోల్పోతున్నారన్నారు. దీనిపై తాము పోరాటం నిర్వహిస్తున్నామన్నారు. అలాగే దళితులకు పంచిన అసైన్డ్ భూములను ప్రభుత్వం లాక్కుంటోందని, దీనికి వ్యతిరేకంగా పోరాడిన అనేకమందిని జైళ్లపాలు చేశారని వివరించారు. ఆందోళనకారులను ముందస్తు అరెస్టులు చేస్తున్నారని, భూ పోరాటాలు జరిగే ప్రాంతంలోని నాయకులను, పోరాటాల్లో పాల్గొంటున్నవారిని పోలీసులు ముందుగానే నిర్బంధి స్తున్నార, కేసులు బనాయిస్తున్నారని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లోనూ భూములను కార్పొరేట్లకు కట్టబెతున్నారని, దీనిపైనా పోరాటాలు సాగిస్తున్నామని చెప్పారు. భూములు లాక్కుంటున్న పెత్తందారులు ప్రశ్నించిన దళితులను వేర్వేరు కారణాలతో గ్రామ బహిష్కరణలు చేస్తున్నారని తెలిపారు. అలాంటి వారిని సంఘం తరుపున ఆదుకుంటున్నామని పేర్కొన్నారు. ఎపి రాజధాని పరిధిలోని కుంచనపల్లిలో పోరాటం ఫలితంగా వేతనం పెంచుకున్నామని చెప్పారు. దీంతోపాటు ఆక్వా చెరువుల కోసం పేదల భూముల్లో చెరువుల తవ్వకంపైనా ఆందోళనలు చేపట్టామని చెప్పారు.

పాల్గొన్న నాయకులు, సిపిఎం జిల్లా కన్వీనర్ కె.వెంకటేశ్వరరావు

పోరాటాలతో ప్రభుత్వంలో కదలిక : తెలంగాణ ప్రతినిధి

తెలంగాణ ప్రాంతంలో పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తున్నామని, మూడో మహాసభ ఖమ్మంలో లక్షమందితో నిర్వహించామని తెలంగాణ ప్రతినిధి రేపాకుల శ్రీనివాస్ తెలిపారు. భూమి, ఇళ్లస్థలాలు, పోడుభూమి, భూములు కోల్పోతున్నవారు, ఉపాధి హామీ పథకంపై పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తున్నామని, ఫలితంగా ప్రభుత్వంలో కదలిక వచ్చిందని అన్నారు. అంతేకాకుండా ఉపాధి హామీ విషయంలో పేదలకు న్యాయం చేయాలని ఆయన డిమాండు చేశారు.

కేంద్ర ఒత్తిడులు ఎదుర్కొంటున్నాం : కేరళ ప్రతినిధి

కేరళలో వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని కేరళ ప్రతినిధి రతీంద్రన్ తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేశామని, దీన్ని తట్టుకోలేని కేంద్రం సిఎం విజయన్‌ను లక్ష్యంగా చేసుకుని తనిఖీల పేరుతో వేధింపులకు దిగుతోందన్నారు.

ఉపాధి హామీ కోసం పోరు : తమిళనాడు ప్రతినిధి

పట్టణ ప్రాంతాల్లో ఉపాధిహామీని అమలు చేయాలని తమిళనాడులో పోరాటాలు నిర్వహిస్తున్నామని ప్రతినిధి తమిళనాడు ప్రతినిధి కోదండన్ తెలిపారు. దీనిపై 2021లో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

మానవత-నైతిక విలువలపై సదస్సు

ప్రజాశక్తి-రామచంద్రపురం

మోడరన్ కళాశాల లో గురువారం మానవత-నైతికత అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ప్రధాన వక్త జెఐహెచ్.స్టేట్ సెక్రటరీ షేక్ మహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ సంస్కతి, సాంప్రదాయాలు మరువకుండా ప్రతి ఒక్కరూ భారతదేశం ఔన్నత్యాన్ని కాపాడాలన్నారు. పట్టణ ఇంచార్జి షేక్ ఫరీద్ అహ్మద్ మాట్లాడుతూ మానవత్వాన్ని మించిన మతం లేదని పేర్కొన్నారు. అనంతరం మోడరన్ అధినేత లయన్ జి.వి.రావు మాట్లాడుతూ నైతిక విలువలు అనేవి కేవలం పాఠ్యాంశాలు కాదని ,అవి మన జీవితానికి ఊపిరి అని హితవు పలికారు. సభాధ్యక్షత వహించిన మోడరన్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతీయ సమైక్యత పెంపొందించుట అందరూ కృషి చేయాలన్నారు. అనంతరం కార్యక్రమ వందన సమర్పణలో భాగంగా మోడరన్ కాలేజీ ఇంటర్ ప్రిన్సిపల్.రాజేష్ మాట్లాడుతూ నైతికత అనేది జీవితంలో ఒక ప్రమాణం కావాలన్నారు. కార్యక్రమంలో మోడరన్ స్టాఫ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు

శాసన మండలికి తొలి రోజు నామినేషన్లు నిల్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జిల్లాలో శాసన మండలి ఎన్నికలకు గురువారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. మొదటిరోజు ఒక నామినేషన్ కూడా దాఖలు కాలేదు. మొదటి రోజు కావడంతో స్వాతంత్ర అభ్యర్థి అయినా నామినేషన్ దాఖలు చేస్తారని పలువురు ఆశాభావం వ్యక్తం చేసినప్పటికీ ఒక నామినేషన్ కూడా దాఖలు కాలేదు.

బహుమతులందుకున్న విద్యార్థులతో ప్రముఖులు

కబడ్డీ విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-అమలాపురం

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వారోత్సవాల్లో భాగంగా గురువారం అమలాపురం జెడ్‌పి బాలుర హై స్కూల్ నందు కబడ్డీ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్యఅతిథిగా గోదావరి విభాగ్ సంపర్క ప్రముఖులు బులుసు జగదీష్, విశిష్టత అతిథి సర్ సివి రామన్ స్కూల్ డైరెక్టర్ రమణ వేణుగోపాలరావు, హై స్కూల్ హెచ్‌ఎం రాజరాజేశ్వరి, పీడీ మాస్టర్లు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎస్‌కెబిఆర్ కళాశాల ప్రెసిడెంట్ చందు, కార్యక్రమ ఇంచార్జ్ ప్రకాష్ మురళి, విద్యార్థులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో సైన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-అంబాజీపేట

విద్యార్థుల్లో సైన్స్‌పై అవగాహన పెంపొందించడంతోపాటు భావి శాస్త్రవేత్త లుగా ఎదిగేందుకు జిల్లా స్థాయిలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. గురువారం అంబాజీపే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఈ నెల 16, 17 తేదీల్లో నిర్వహిస్తున్న బాల శాస్త్రవేత్తలు వివిధ సైన్సు అంశాలపై రూపొందించిన సైన్స్ ప్రాజెక్టుల జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణ అనుకూల పదార్థాలు, ఆరోగ్యం- పరిశుభ్రత, సాఫ్ట్‌వేర్ యాప్స్, పర్యావరణం వాతావరణంలో మార్పులు, గణిత నమూనాలు అనే అంశాలపై ప్రదర్శనలు నిర్వ హించారన్నారు. జిల్లాలోని అన్ని పాఠ శాలల వేదికగా ఈ విద్యా వైజ్ఞానిక ప్రదర్శన జరుగుతోంద న్నారు. ప్రతి అంశం నుంచి ఒక్కొక్క అత్యుత్తమ ప్రాజెక్టును ఎంపిక చేశారన్నారు వివిధ అంశాల్లో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన ప్రాజెక్టులను రాష్ట్ర స్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికచేస్తారన్నారు. జిల్లా స్థాయి నుంచి ప్రాజెక్టులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తూ సైన్స్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించే విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని జిల్లాకు ఖ్యాతి తీసుకురావాలన్నారు. విద్యా ర్థుల్లోని సజనాత్మకత నైపుణ్యా లను వెలికి తీయడానికే ప్రభుత్వం పోటీలు నిర్వహిస్తోందన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ నోబెల్ బహుమతి గ్రహీత భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ చిత్రపటానికి పూల మాలల అలంకరించి పుష్పగుచ్చాలతో నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులను ఆయన ప్రారంభించి ప్రాజెక్టులను పరిశీలించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.కమల కుమారి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏర్పడిన తరువాత అంబాజీపేట జెడ్‌పి హైస్కూల్లో జిల్లా లోని 22 మండలాల నుంచి 110 ప్రాజెక్టులను ఈ ప్రదర్శనలో ఉంచా మన్నారు. ఈ ప్రదర్శనలో జిల్లా పరిషత్, ఎయిడెడ్, మున్సిపల్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారని. ఈ 110 ప్రాజెక్టులలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానా లను ఎంపిక చేస్తామన్నారు. అత్యంత ప్రతిభ కనబర్చిన 10 ప్రాజెక్ట్ విద్యార్థులను రాష్ట్ర స్థాయికి సిఫారసు చేస్తామన్నారు పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జి.నాగమణి మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన వారు రాష్ట్ర స్థాయిలో జరిగే ప్రదర్శనలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ ఎం.ముక్కంటి, జిల్లా సైన్సు అధికారి జివి ఎస్.సుబ్రహ్మణ్యం, డిసిఇబి జిల్లా కార్యదర్శి బి.హనుమంతరావు, డివైఇఒ పి.సాల్మన్ రాజు పాల్గొన్నారు.

అంబాజీపేట జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో సైన్స్ ప్రదర్శనలు తిలకిస్తున్న కలెక్టర్

శివరాత్రికి ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఈ నెల 18 న మహాశివ రాత్రి సందర్భంగా ఈ నెల 18న ఆర్‌టిసి 51 ప్రత్యేక బస్సులు నడుపుతుందని రామచంద్రపురం డిపో మేనేజర్ కె.వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. కాకినాడ డిపో నుంచి కోటిపల్లికి 19 ప్రత్యేక బస్సులు, రామచంద్రపురం డిపో నుంచి 10 బస్సులు, రాజమహేంద్రవరం నుంచి 4 బస్సులు. యానాం నుంచి 5 బస్సులు, రావులపాలెం నుంచి 4 బస్సులు, అమలాపురం నుంచి ముక్తెస్వరం రేవు వరకు 4 బస్సులు, జి.మామిడాడ నుంచి 2 బస్సులు, మండపేట నుంచి అంగర మీదుగా 2 బస్సులు మొత్తం 51 బస్సులు నడుపుతున్నామన్నారు. యాత్రికులు గమనించాలని డిఎం విజ్ఞప్తి చేశారు.

సాంకేతిక లోపంతో నిలిచిపోయిన గ్రావెల్ లారీ

ప్రజాశక్తి-మండపేట

తాపేశ్వరం రోడ్డులో ఇప్పనపాడు వద్ద ద్వారపూడి వైపు నుంచి మండపేట వెళుతున్న గ్రావెల్ లారీ సాంకేతిక లోపంతో నిలిచిపోయింది. దీంతో గురువారం ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. లారీ వెనుక ముందు వాహనాలు నిలిచిపోవడంతో ద్విచక్ర వాహనదారులతోపాటు ప్రయాణికులకు అవస్థలు తప్పలేదు. లారీ యాజమాన్యం సాంకేతిక మరమ్మతులు చేపట్టింది.

ఎడ్ల పరుగు పోటీల్లో 'గుమ్మిలేరు'కు ప్రథమస్థానం

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రథమ స్థానంలో నిలిచిన గుమ్మిలేరు ఎడ్లు

రాష్ట్రస్థాయిలో మండలంలోని గుమ్మిలేరులో గురువారం జరిగిన ఎడ్లపరుగు ప్రదర్శన, పోటీలు సీనియర్ జూనియర్ రెండు విభాగాలుగా ఉత్సాహంగా సాగాయి. గుమ్మిలేరుకు చెందిన ఎడ్ల జతలే సీనియర్స్, జూనియర్స్ విభాగంలో సైతం ప్రథమ బహుమతులు సాధించాయి. సీనియర్స్ విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గుమ్మిలేరుకు చెందిన కోరా శృతి చౌదరి, తృతీయ స్థానం సామర్లకోటకు చెందిన గుణ్ణం అనూరాధ దక్కించుకున్నారు. జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానం గుమ్మిలేరుకు చెందిన కోరా శృతి చౌదరి, ద్వితీయ స్థానం సామర్లకోట గుణ్ణం అనూరాధ, తృతీయ స్థానం మండపేటలోని మెమోరియల్ దేవీ అన్నపూర్ణ రైస్ మిల్ అధినేత వల్లూరి వెంకటరావు, నాలుగవ స్థానం ధర్మవరానికి చెందిన దొడ్డిపట్ల రామగీతిక లక్ష్మణగోకుల, ఐదవ బహుమతి గండేపల్లికి చెందిన లంజపల్లి దుర్గ దక్కించుకున్నారు. విజేతలకు ఎమ్ఎల్ఏ చిర్ల జగ్గిరెడ్డి బహుమతి ప్రదానం చేశారు.

బడి బయట పిల్లలను గుర్తించేందుకు చర్యలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

బడి బయట పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మండల అభివృద్ధి అధికారి నాతి బుజ్జి అన్నారు. గురువారం మండలంలోని కట్టుంగ గ్రామంలో ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న వలస కూలీల ప్రాంతాలను సిబ్బందితో పరిశీలించారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం నుంచి ఈ ప్రాంతానికి జీవనోపాధి కొరకు వచ్చిన వలస కూలీల పిల్లలను గుర్తించి బడి వయస్సు పిల్లలందరూ బడిలోనే ఉండాలన్నారు. వలస కూలీలు తమ పిల్లలను దగ్గర ఉన్న పాఠశాల్లో చేర్పించాలని, అవసరమైతే వీరి కొరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పివి.ప్రసాదరావు, నార్కెడిమిల్లి, కట్టుంగ పంచాయతీ సెక్రటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

సంజీవయ్య జీవిత విశేషాలతో కూడిన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం

దామోదరం సంజీవయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి -మండపేట

ప్రజా సంక్షేమం కోసం పాటుపడిన మహనీయుడు దామోదరం సంజీవయ్య అని సేవా స్థంభ్ రాష్ట్ర అధ్యక్షుడు కె.మోహన్ రాజు అన్నారు. ఎపి మాజీ సిఎం, సేవా స్థంబ్ వ్యవస్థాపకులు దామోదరం సంజీవయ్య జయంతి వారోత్సవాల్లో భాగంగా గురువారం ద్వారపూడి సమీకృత వసతి గృహంలో సేవా స్తంభ్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంజీవయ్య జీవిత విశేషాలతో కూడిన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. పుస్తకాన్ని సేవా స్థంభ్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు గండి స్వామి ప్రసాద్ ఆవిష్కరించారు. తొలుత సంజీవయ్యచిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు డాక్టర్ మద్దుకూరి సత్యనారాయణ, టి.నరేంద్ర, బి.శాంతకుమారి, కె.కల్యాణి, ఎన్.శ్రీనివాస రావు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బిసి ఉద్యోగుల సంఘం కార్యదర్శి డి.శ్రీనివాస రావు, హాస్టల్ వార్డెన్ బి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మండల కేంద్రం పరిధిలోని 33/11కెవి మురమళ్ల, ఐ.పోలవరం సబ్ స్టేషన్ లో మరమ్మతుల నిమిత్తం, లైన్ ట్రీ కటింగ్ శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపేయనున్నట్లు అమలాపురం డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోకా రవికుమార్ గురువారం తెలిపారు. జి.వేమవరం, ఐ.పోలవరం, గుత్తినదీవి, టి.కొత్తపల్లి, ఎదుర్లంక, పాతఇంజరం, కేశనకుర్రు, తిళ్ళకుప్ప, జి.మూలపాలెం, గోగుల్లంక, మురుమళ్ల, కొమరగిరి, పశువులంక గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.



లొల్ల గ్రామ సర్పంచ్ జగన్నాథాన్ని సత్కరిస్తున్న మాజీ ఎంపీ హర్షకుమార్

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని పలువురు ప్రము ఖులు అన్నారు. గురువారం లొల్ల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్ఎల్ఏ, ప్రభుత్వం విప్ చిర్ల జగ్గిరెడ్డి ఆవిష్కరించారు గ్రామ సర్పంచ్ కాయల జగన్నాథం రూ.6 లక్షలతో అంబేద్కర్ విగ్రహానికి బిల్డింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచును మాజీ ఎంపీ హర్ష కుమార్, జనసేన పార్టీ నియోజవర్గ అధ్యక్షులు బండారి శ్రీను దుశ్శాలువా, పూలమాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో నియోజవర్గ జనసేన పార్టీ అధ్యక్షులు బండారు శ్రీను, ఎంపిడిఒ నాతి బుజ్జి, ఎంఇఒ వరప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

యానిమేటర్లు విధులు సక్రమంగా నిర్వర్తించాలి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

డ్వాక్రా సంఘాల యానిమేటర్లు తమ విధులను సక్రమంగా నిర్వర్తించకపోతే చర్యలు తప్పవని ఎంపిడిఒ నాతి బుజ్జి బుజ్జి హెచ్చరించారు. గురువారం డ్వాక్రా సంఘాల మహిళలతో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఇటీవల కాలంలో డ్వాక్రా సంఘాల మహిళల నుంచి గ్రూపులకు సంబంధించిన పలు అంశాలపై తరచుగా స్పందనలో ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. యానిమేటర్లందరూ వారి విధులను సక్రమంగా నిర్వహించాలనీ, మహిళా గ్రూపుల సమస్యల పరిష్కారానికి యానిమేటర్లు అందుబాటులో ఉండాలని అన్నారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. ఇటీవల కాలంలో మహిళా సంఘాల సభ్యులు వారి సమస్యల పరిష్కారానికి తరచుగా స్పందనకు రావాల్సి వస్తోందనీ, వారికి ఇంత దూరం రావాల్సిన అవసరం లేకుండా గ్రామాల్లోనే సమావేశాలు నిర్వహించి సమస్యలు పరిష్కరించాలన్నారు. అలాగే పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంఇఒ వరప్రసాదరావు, ఎపిఎం అప్పల కొండ, సిసి దుర్గా ప్రసాద్, యానిమేటర్లు పాల్గొన్నారు.



గొల్లవిల్లిలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరం

50 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

గొల్లవిల్లి పంచాయతీ కార్యాలయంలో గురువారం డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు వైద్య శిబిరంలో 50 మంది వైద్యపరీక్షలు నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ జొన్నాడ శ్రీ దుర్గ ప్రారంభించారు.60 ఏళ్ళు పై బడిన వద్దులకు కంటి వైద్య నిపుణులు, ఆప్తాలమిక్ ఆఫీసర్ పెనుమల్లె వీరేంద్ర యాభై మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.30 మందికి కళ్ళజోళ్ళు అవసరమని, ఐదుగురికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. ఉప సర్పంచ్ మారిశెట్టి దుర్గారావు, వార్డు సభ్యులు పరమట సత్యనారాయణ, నక్కా పద్మశ్రీ, సొసైటి ఛైర్మన్ మారిశెట్టి పుండరీకాక్షుడు, ఎఎన్ఎం రాధ, ఆశ, అంగన్ వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

దుర్గను సత్కరిస్తున్న ప్రముఖులు

టిటిడి భక్తి ఛానల్ సలహాదారునికి సన్మానం

ప్రజాశక్తి-కాట్రేనికోన

టిటిడి శ్రీవెంకటేశ్వర భక్తి ఛానల్ సలహాదారు అడపా నాగ దుర్గారావు(దుర్గ)కు గురువారం పదవీ స్వీకారం అనంతరం తొలిసారిగా ఆయన స్వగ్రామం కాట్రేనికోన విచ్చేశారు. స్థానికులు ఆయనకు సన్మాన పత్రం అందించారు. అనంతరం స్థానిక వ్యాసమూర్తి కల్యాణ మండపంలో దుర్గను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ , బేబీ మీనాక్షి దంపతులు, బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లి బోయిన వేణుగోపాలకృష్ణ, ముమ్మిడివరం ఎమ్ఎల్ఏ పొన్నాడ వెంకట సతీష్ కుమార్, పి.గన్నవరం ఎమ్ఎల్ఏ కొండేటి చిట్టిబాబు, హుడా చైర్మన్ సుంకర పావని, కాశీ బాల ముని కుమారి తదితరులు సన్మానించారు.

వైభవంగా రథోత్సవం

ప్రజాశక్తి-మండపేట

ఏడిద గ్రామంలో సంగమేశ్వర స్వామి రథోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఉత్సవ కమిటీ చైర్మన్ రామిశెట్టి శ్రీనివాసరావు పర్యవేక్షణలో గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ రామిశెట్టి శ్రీహరిలు, పండితులు రథానికి ప్రత్యేక పూజలు చేసి రథయాత్రను ప్రారంభించారు. ఈ రథయాత్ర సంగమేశ్వరం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ఉండమట్ల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

పెన్షన్‌లు.. జీతాలు మాత్రం పడడం లేదు సార్..!!

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

యాసిడ్ దాడిలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరంలో యాసిడ్ దాడి కలకలం సష్టించింది. ఈ మేరకు ఏలేశ్వరం ఎస్ఐ జి సతీష్ అందించిన వివరాలు ఎలా ఉన్నాయి. ఏలేశ్వరం బాలాజీ చౌక్ సెంటర్లో మందుల షాపు నిర్వాహకుడు ఊర సత్యనారాయణ మూర్తి (బుజ్జి) బుధవారం రాత్రి షాపు కట్టి అతని సహాయకుడు పాసిన విజయ్‌తో కలిసి సాయినగర్‌లో ఇంటికి బైక్‌పై వెళుతున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు మరో మోటార్ సైకిల్‌పై ఎదురుగా వచ్చి యాసిడ్ ఉన్న ప్లాస్టిక్ కవర్‌ను వారిపై విసిరి పరారయ్యారు. ఈ దాడిలో బుజ్జికి పాక్షికంగా గాయాలు కాగా, విజయ్ తీవ్ర గాయాల పాలయ్యాడు. వీరిని ఏలేశ్వరం ప్రభుత్వ తరలించగా ప్రాథమిక చికిత్స నిర్వహించి కాకినాడ తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సతీష్ తెలిపారు. కాగా బుజ్జికి కానీ, అతను సహాయకుడికి గాని ఎవరితోని ఎటువంటి తగాదాలు లేకపోవడంతో దాడికి కారణాలు తెలియరాలేదు. ఇటీవల కాలంలో యువకులు మద్యం, గంజాయి సేవించి రాత్రి సమయాల్లో మోటర్ సైకిల్‌పై బలాదూర్ తిరుగుతున్న నేపథ్యంలో వారే ఈ దాడికి పాల్పడి ఉంటారని అనుమానిస్తున్నారు. నిందితులను వెంటనే పటుకోవాలని పలువురు కోరుతున్నారు.

వేధింపులపై కేసు నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

అదనపు కట్నం వేధింపులపై గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలివి.. అంకంపాలెంకు చెందిన ఎడ్ల వెంకటలక్ష్మికి గ్రామానికి చెందిన నటరాజుతో రెండేళ్ల వివాహమైంది. అయితే ఇటీవల అదనపు కట్నం తేవాలంటూ భర్త వేధిస్తున్నారంటూ తల్లి చెల్లమ్మకి ఎడ్ల వెంకటలక్ష్మి చెప్పింది. దీనిపై చెల్లమ్మ అల్లుడుని అడిగింది. అల్లుడు అన్నయ్య యడ్ల రాజీవ్, చెల్లి రేవతి, తల్లి ఈశ్వరి తనను తీవ్రంగా గాయపరిచారని చెల్లమ్మ తెలిపింది. దీనిపై ఆమె ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేశామని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సిహెచ్.సుధాకర్ చేసినట్లు తెలిపారు.

అత్యాచార ఘటనపై విచారణ

ప్రజాశక్తి-కాట్రేనికోన

కాట్రేనికోన మండల పరిధిలోని చిర్రయానంలో బాలికపై అత్యాచారం జరిగిందనే సోషల్ మీడియాలో హల్ చల్ చేయడంతో అమలాపురం డిఎస్‌పి వై.మాధవ రెడ్డి విచారణ చేపట్టారు. గురువారం సోషల్ మీడియాలో మంచినీటి కోసం వెళ్లిన బాలికపై ఐదుగురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారనే ఆరోపణలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. దీనిపై డిఎస్‌పి ఆధ్వర్యంలో పోలీసులు విచారణ చేపట్టారు. పోలీసులు సంఘటన స్థలంనకు చేరుకుని బాలికను, తల్లిదండ్రులను విచారించారు. విచారణలో ముమ్మిడివరం సిఐ జానకిరామ్, ఎస్ఐ టి.శ్రీనివాస్, గ్రామ రెవెన్యూ అధికారి జి.వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

గాయపరిచిన సంఘటనపై కేసు

ప్రజాశక్తి-గోపాలపురం

పొగాకు పొలంకు పనికి వెళ్లిన వ్యక్తి మరొక వ్యక్తిని గాయపరిచిన సంఘటన పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె. రామకృష్ణ గురువారం తెలిపారు. వివరాలు ఇవి.. బుధవారం వేలచింతలగూడెంలో ఒక రైతుకు చెందిన పొగాకు పొలానికి పని నిమిత్తం కూలీలు వెళ్లారు. కూలీల్లో ఒకరైన కవల సతీష్ మరొక కూలి అయిన బయ్యే శ్రీనును దుర్భాషలాడాడు. దీనిపై బయ్యే శ్రీను సతీష్‌ను ప్రశ్నించాడు. సతీష్ ఆగ్రహంతో తన చేతిలో ఉన్న పార తో శ్రీనును తీవ్రంగా గాయపరిచాడు. చికిత్స నిమిత్తం అతనిని గోపాలపురం ప్రభుత్వ ఆసుపత్రుకు తీసుకొచ్చినట్లు తెలిపారు. గాయపరిచిన సంఘటనపై బాధితుని తమ్ముడు బయ్యే అర్జునుడు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదైంది.

పోలీసులమని మోసగించిన ముగ్గురికి రిమాండ్

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

తాము పోలీసులమంటూ మోసానికి పాల్పడిన ముగ్గురు నిందితులకు ఆలమూరు జెఎఫ్‌సిఎం కోర్టు రిమాండ్ విధించిందని గురువారం అంగర ఎస్ఐ చంటి తెలిపారు. వివరాలు ఇవి.. ఈ నెల 15న వీధి వారిలంక గ్రామానికి చెందిన పురుషోత్తం, మరో వ్యక్తి చెరొక కోడిపుంజును తీసుకుని వెళుతున్నారు. కోడిపందేలు దగ్గరకు వెళుతుండగా కొత్తపేటకు చెందిన ముగ్గురు యూట్యూబ్ ఛానల్ విలేకరులు వచ్చి తాము పోలీసులమని చెప్పి లాఠీలతో కొట్టబోయారు. కోడిపుంజులను లాక్కొని వారి వద్దనున్న రూ.1000 కాజేసి ఎవరికైనా చెబితే చంపుతామని, కేసులు బనాయిస్తామని బెదిరించారు. వారు పోలీసులు కాదని తెలుసుకున్న పురుషోత్తం కొత్తపేట పోలీసులను ఆశ్రయించాడు. నిందితులైన ఐ.విక్రమ్, జి.సూరిబాబు, ఆర్.ఆంజనేయులను కొత్తపేట పోలీసులు పట్టుకుని అంగర పోలీసులకు అప్పగించారు. దీనిపై కేసు నమోదు చేసి గురువారం ఆలమూరు జెఎఫ్‌సిఎం కోర్టుకు తరలించారు. నిందితులకు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ చంటి తెలిపారు.

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి -పెరవలి

ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఒక వ్యక్తి పురుగుమందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్ఐ ఎమ్.సూర్యభగవాన్ తెలిపారు. ఖండవల్లికి చెందిన కటకంశెట్టి నరసింహారావు ఆర్థిక ఇబ్బందులు కారణంగా చనిపోవాలని ఉద్దేశంతో 15న పురుగుమందు తాగాడు. అతనిని కుటుంబ సభ్యులు తణుకు సాయి శ్వేత ప్రైవేట్ ఆసుపత్రికి వైద్యం నిమిత్తం తరలించారు. అతను చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.కేసు నమోదు చేశామని ఎస్ఐచెప్పారు.

వినియోగదారుల చట్టంపై వివరిస్తున్న సూర్యనారాయణమూర్తి

వినియోగదారుల చట్టంపై సదస్సు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక నాగమ్మపేటలోని వార్డు సచివాలయంలో గురువారం వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో వాలంటీర్లకు వినియోగదారుల చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ వినియోగదారుల చట్టంపై అవగాహన పెంచుకోవడం ద్వారా మోసానికి గురైన వినియోగదారులు న్యాయం పొందవచ్చన్నారు.వస్తువులు కొనుగోలు చేసినప్పుడు,కల్తీలు జరిగినప్పుడు, తూకాలు తేడాలు వచ్చినప్పుడు, ఆన్లైన్ ద్వారా సరుకుల కొనుగోలులో కూడా మోసాలు జరిగినప్పుడు జిల్లా వినియోగదారుల కమిషన్‌కు రిపోర్ట్ చేసి న్యాయం పొందవచ్చన్నారు. ఈ సదస్సులో సచివాలయం కార్యదర్శి ఏ రవి కిరణ్, వినియోగదారుల సంఘం కార్యదర్శి ఎం.భాస్కర్ రావు, సభ్యులు కే సుధాకర్, కేవీపీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దాళ్వాలో కాండం తొలిచు పురుగు ఉధృతి

ప్రజాశక్తి - పెద్దాపురం

తూర్పు గోదావరి జిల్లా పరిధిలో దాళ్వా వరి చేలలో కాండం తొలుచు పురుగు ఉధృతి అధికంగా ఉందని పెద్దాపురం ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు రైతులకు వివరించారు. గురువారం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అధికారుల బృందం జిల్లా అంతా పర్యటించి దాళ్వా వరి పొలాలను పరిశీలించారన్నారు. నారు దశ నుండి కూడా పగటిపూట హెచ్ ఉష్ణోగ్రతలు, నాట్లు ఆలస్యం కావడం, పాత సీజన్ మోడ్లు సరిగా కుల్లకపోవడం, నత్రజని ఎరువులు సిఫార్సుకంటి ఎక్కువగా వాడటం వల్ల కాండం తొలుచు పురుగు ఆశించే అవకాశం పెరిగిందన్నారు.ఈ తరుణంలో రైతులు వ్యవ సాయ అధికారుల సూచనలు పాటించి కాండం తోలుచు పురు గును రూపుమాపి అధిక దిగుబడులు సాధించాలని విజ్ఞప్తి చేశారు.

సహజవాయువు పైపులైన్ల భద్రపై వివరిస్తున్న బుర్రకథ బృందం

పైపులైన్ల భద్రతపై బుర్రకథ ప్రచారం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మాధవపట్నం గ్రామంలో సహజ వాయువు పైపులైన్ల కోసం ఏర్పాటు చేసిన లైన్లను పాడుచేయకుండా యంత్రాలు, హెచ్చరిక బోర్డుల వద్ద తగు జాగ్రత్తలు పాటించాలంటూ బుర్రకథ దళం వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. గురువారం పంచాయితీ కార్యాలయం వద్ద, గ్రామంలో పలు చోట్ల గొర్రెల రాము, కృష్ణ సోదరుల బృందం సహజవాయువు ప్రాధాన్యతను వివరిస్తూ వాటి సంరక్షణకు గెయిల్ సూచనలు పాటించాలని గెయిల్ ఇండియా సూచ నలు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడిశెట్టి సుగుణమ్మ, సీనియర్ వైసీపీ నాయకుడు మేడిశెట్టి బుజ్జి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అప్రెంటీస్‌లతో పరిశ్రమల అవసరాలు తీరతాయి

ఆంధ్ర, తెలంగాణ స్కిల్ డెవలప్‌మెంట్ రీజనల్ డైరెక్టర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

సమావేశంలో మాట్లాడుతున్న రీజనల్ డైరెక్టర్ శ్రీనివాసరావు

అప్రెంటిస్‌షిప్ ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు యువత అప్రెంటిస్షిప్‌ను తీసుకునేలా చేయడానికి నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక మంత్రి త్వశాఖ (ఎంఎస్ఈ) దేశ వ్యాప్తంగా 250కి పైగా వర్క్షాపులు నిర్వహిస్తోందని, అందులో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, ఐటీఐ, పాలిటెక్నిక్, ఒకేషనల్ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధికారులతో రెండు రోజులు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆంధ్ర, తెలంగాణ రీజనల్ డైరెక్టరేట్ ఫర్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ రీజనల్ డైరెక్టర్ కె. శ్రీని వాసరావు అన్నారు. జిల్లా ఐటీఐ కళాశాలల సమన్వయకర్త, ప్రిన్సిపాల్ ఎం.వేణుగోపాల వర్మ ఆధ్వర్యంలో కాకినాడ జెఎన్‌టియుకెలో అలూమ్ని ఆడిటోరియంలో నేషనల్ అప్రెంటీస్ షిప్ అవేర్నెస్ వర్క్‌షాప్ గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్రెంటిస్షిప్ యువత అత్యుత్తమ శిక్షణ పొందగలరన్నారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఏ పరిశ్రమలో ఎక్కడ ఖాళీలు ఉన్నాయో తెలుస్తాయన్నారు. తూర్పుగోదావరి జిల్లా డివిఇఒ సుబ్ర హ్మణ్యం, రీజనల్ జాయింట్ డైరెక్టర్ డి.నాగవర్ధనరాజు, కోకనాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వీరరాఘవులు, కోరమండల్ డీజీఎం కమల్‌కుమార్ అప్రెంటిస్షిప్‌పై వివరించారు. అనంతరం పరిశ్రమలకు, కళాశాలలకు మధ్య సమన్వయం ఎలా కుదర్చాలి, పరిశ్రమలు ఏం కోరుకుంటున్నాయి. యువత ఏం కావాలనుకుంటున్నారు, కళాశాలలు అప్రెంటిస్లిప్లో పరిశ్రమలతో ఎదు ర్కొంటున్న సమస్యలపై అటు కళాశాలలు, ఇటు పారిశ్రామికవేత్తలు, అధికారులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మోహన్, కాకినాడ జిల్లా డివిఇఒ నూకరాజు, డిఎల్‌డిఒ హరిశేషు తదితరులు పాల్గొన్నారు.

లేబర్ ఆఫీస్‌లో ఎల్‌డిసి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న దుర్గాప్రసాద్

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల వినతి

ప్రజాశక్తి - యానాం

యానాం రంగ్ట ఇరిగేషన్ లిమిటెడ్ కార్మికుల సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు గురువారం నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా సమస్యల పరిష్కారం కోరుతూ యానాం అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం అందజే యడానికి లేబర్ ఆఫీస్‌కి వెళితే వారం రోజులు పాటు సెలవుపై పాండిచ్చేరి వెళ్లారని ఎల్‌డిసి చెప్పడంతో సమస్యలపై ఎల్‌డిసి శ్రీనివాస్‌కి వినతిపత్రాని సమర్పించారు. అనంతరం యానాం ఆర్‌ఎఒకు కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐ టియు జిల్లా కార్యదర్శి జి. దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ మూడు నెలల నుండి ఫ్యాక్టరీ యాజమాన్యం దృష్టికి, ప్లాంట్ మేనేజర్ బెహరన్ దృష్టికి కార్మిక సమస్యలు తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. ఈ నెల 15న బుధవారం హైదరాబాద్ నుండి యానాం వచ్చిన సిఇఒకు కూడా కార్మికులు తమ సమస్యలు విన్నవించుకున్నారన్నారు. దీనిపై సిఇఒ స్పష్టమైన హామీ ఏమీ ఇవ్వలేదన్నారు. అయితే సమస్యల పరిష్కారానికి గురు వారం కార్మిక శాఖ అధికారులకు కలుద్దా మని వస్తే అధికారి లేకపోవడంపై మండి పడ్డారు. కార్మికుల సమస్యలు కార్మిక శాఖ అధికారులు పట్టించు కోకపోవడం వల్లనే ఫ్యాక్టరీ యాజమాన్యం కనిస సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్‌అధికారి వారంరోజులు క్రితమే పాండి చ్చేరి నుండి వచ్చారని, ఇంతలోనే మరల పాండిచ్చేరి వెళ్లి పోయారన్నారు. దీనిపై పాండిచ్చేరి లేబర్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. అనంతరం ఆర్‌ఎ ఒకు వినతిపత్రం సమర్పించామన్నారు. దీనిపై ఆర్‌ఎఒ స్పందిస్తూ లేబర్ కమిషనర్‌తో మాట్లాడి సమస్యలు పరిష్కారించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని దుర్గా ప్రసాద్ తెలిపారు. 15 రోజుల్లో కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే కార్మికు లందరూ సమ్మెకు సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో చింత సూర్య నారాయణ, ఉంగరాలు నాగేశ్వరరావు, పి.సత్య నారాయణ, పి.మణికంఠ, పోశెట్టి శ్రీనివాస్, ఎ.శ్రీనివాస్, ఎస్ సోమరాజు, టి.మధు బాబు, వడ్డీ ఏసుదాసు, ఐవికె మూర్తి పాల్గొన్నారు.

ఉపాధి హామీతో వలసల నియంత్రణ

ప్రజాశక్తి -అమలాపురం

ఉపాధి హామీ పథకం ద్వారా వలసలు నియంత్రణ కొరకు అమృత్ సరోవర్ ద్వారా చెరువుల అభివృద్ధి, వివిధ డ్రెయిన్లలో పూడికతీత పనులు ప్రస్తుత సీజన్లో చేప ట్టాలని డ్వామా పథక సంచాల కులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి 26 జిల్లాల కలెక్టర్లు, జెసిలతో పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి అధికారులనుద్దేశించి మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియలో గ్రౌండ్ ట్రూతింగ్, 13 నోటిఫికేషన్ జారీ ,డ్రాఫ్ ఆర్ఒఆర్, ఫైనల్ ఆర్ఒఆర్ భూ యజమాని పేరిట హక్కు పత్రాలు పంపిణీ తదితర అంశాల్లో ప్రత్యేక దష్టి సారించాలనిసూచించారు. గ్రామాలలో ఉదయం 7 గంటలకే సర్వే ప్రక్రియ ప్రారంభించేలా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఉన్నతాధికారులు కూడా తమ పర్యటనలో భాగంగా సర్వే ప్రక్రియను తనిఖీ చేయాలని సూచించారు. ప్రస్తుత రబీ సీజన్లో డ్రెయిన్‌లకు కాలువలకు క్రాస్ బండలు వేసి సాగునీటి ఎద్దడి సమస్యలు పరి ష్కారానికి బందాలు నియమిం చడం జరిగిందన్నారు. పలు అంశాలపై అధికారులతో ఆయన మాట్లాడారు.కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర వివిధ శాఖలకు చెందిన జిల్లా సాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మల కుమారి మృతికి సంతాపం

ప్రజాశక్తి - ఆలమూరు

నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి

వైసిపి రాష్ట్ర మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నాయకురాలు కొల్లి నిర్మలా కుమారి గురువారం గుండె పోటుతో మృతి చెందారు. ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి మండల కేంద్రంలోని వారి నివాసానికి వెళ్లి నిర్మలాకుమారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ పార్టీకి నిర్మలా కుమారి ఎనలేని సేవలు అందించారని, ఆమె మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఆయన వెంట మాజీ ఎంపిపి తోరాటి రాంబాబు, వైసిపి నేతలు జాంపోలు మాణిక్యం, నాతి కుమార్ రాజా, రావాడ సత్తిబాబు, తదితరులు ఉన్నారు.

మట్టి మాఫియా నుంచి రక్షణ కల్పించాలని వినతి

ప్రజాశక్తి -మామిడికుదురు

తహశీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్నసర్పంచ్‌ల సమాఖ్య

బి.దొడ్డవరం సర్పంచ్ చెల్లుబోయిన రామ శివ సుబ్రహ్మణ్యానికి పెదపట్నం లంక మట్టి మాఫియా నుంచి రక్షణ కల్పించాలని మామిడకుదురు మండల సర్పంచుల సమాఖ్య గురువారం తహశీల్దార్ ఎం.నాగలక్ష్మమ్మకి వినతి పత్రం అందజేశారు. ఈ నెల 14న అధిక సంఖ్యలో ట్రాక్టర్లు యథేచ్ఛగా తిరుగుతూ నిద్రా భంగం కలిగించడంతో గ్రామస్థులందరూ ఏకమై నిలిపివేశారని మండల సర్పంచుల సమాఖ్య తెలిపింది. కొమ్ముల సాయి, యేడిద సత్తిబాబు తమ అనుచరులతో రాత్రి సమయంలో ఇంటి పైకి వచ్చి అసభ్య పదజాలంతో దూషిస్తూ కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేశారని మండల సర్పంచుల సమాఖ్య ఫిర్యాదులో పేర్కొంది. ఈ విషయమై విచారణ జరిపి రక్షణ కల్పించాలన్నారు. ఇందుకు సంబంధించిన కాపీలను జిల్లా కలెక్టర్, ఆర్‌డిఒ, నగరం ఎస్ ఐ లకు పంపించమన్నారు. వినతిపత్రం అందించిన వారు మండల సర్పంచ్ ల సమాఖ్య అధ్యక్షులు, లూటుకుర్రు గ్రామ సర్పంచ్ అడబాల రామ సత్యనారాయణ , ఆదుర్రు సర్పంచ్ బల్ల శ్రీనివాసరావు, జాలెం సుబ్బారావు, కొనుకు నాగరాజు, గుబ్బల నాగరాజుతదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-కాట్రేనికోన

ఇటీవల మండల పరిధిలో అనారోగ్యం పాలై మతి చెందిన పలువురు కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ గురువారం పరామర్శించారు. కందికుప్ప సర్పంచ్ చల్లగళ్ళ వెంకటలక్ష్మి అప్పారావు తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని, మిలటరీ పేటలో యాక్సిడెంట్లో గాయపడ్డ మండల సోషల్ మీడియా కన్వీనర్ కాశి భరత్‌ను ఎంఎల్ఎ పరామర్శించారు. బొజ్జవారిపేటలో పార్టీ నాయకుడు బొజ్జ నాని తండ్రి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

రత్నగిరిపై ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కో ఆప్షన్ సభ్యుల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం దేవస్థానంలో ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన పాలక మండలికి చైర్మన్‌గా అన్నవరం దేవస్థానం ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ అయిన ఐ.వి.రోహిత్ ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం కొండపైన ప్రధాన ఆలయం వద్ద దేవస్థానం ఇఒ ఎన్.వి.ఎస్.ఎన్ మూర్తి సమక్షంలో ఐ.వి రోహిత్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం నూతన పాలక మండలిలో కో ఆప్షన్ సభ్యులగా దేవస్థానం ప్రధానర్చకులు కోట శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్ఢ్ అధికారులు, ఆలయ అధికారులు అర్చకులు పాల్గొన్నారు. కాగా ఇటీవల జరిగిన నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సంలో ఐవి రోహిత్, కోట శ్రీనివాస్‌లు హాజరు కాలేకపోయారు. అందువల్ల వీరిద్దరూ గురువారం ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు.

బాధితులకు సాయం అందజేత

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని ఎం.చామవరం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమా దంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు రాసంశెట్టి రాంబాబు గురు వారం నిత్యవసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మిలి వీరబాబు. ఎమ్మిలి శ్రీను తదితరులు ఉన్నారు

నడక, ఆహార నియామాలతో మధుమేహం అదుపు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నిత్యం నడక, సరైన ఆహార నియమాలు పాటించుట ద్వారా మధుమేహం వ్యాధిని అదుపులో వుంచుకోవచ్చని సామర్లకోట శ్రీ భీమేశ్వర లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు సిరపురపు సుధారాణి పిలుపునిచ్చారు. గురువారం ఉండూరులో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రారంభించిన శిబిరంలో ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. కార్యక్ర మంలో ఉప సర్పంచ్ కొప్పిరెడ్డి రాధాకృష్ణ, గ్రామ కార్యదర్శి కుమార్ రాజా, క్లబ్ కార్యదర్శి సేపేని సురేష్, కోశాధికారి గిడుతూరి శ్రీనువాసు, క్లబ్ సభ్యులు చిత్తులూరి వీర్రాజు (రాజా), మేకా శ్రీను, కర్రి ఆదినారాయణరెడ్డి, మాజేటి కృష్ణ, నేతి వీరభద్రరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యపై దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి - పిఠాపురం

ట్రాఫిక్ సమస్య పై పట్టణ పోలీసులు ప్రత్యేక దష్టి పెట్టాలని సిపిఎం నాయకులు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కనీసం గురువారం సంత సమయంలో కూడా పోలీసులు కానరావడం లేదన్నారు. పెద్ద పెద్ద టిప్పర్ల బండ రాళ్ళ లోడుతో అతివేగంగా నడుపుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు. మహాశివ రాత్రికి రద్దీ పిఠాపురం పట్టణంలో అధికంగా ఉంటుందని పోలీసులు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పట్టణంలో ప్రత్యేక దృష్టి సారించి ట్రాఫిక్ సమస్య నియంత్రించాలని సిపిఎం నాయకులు కోనేటి రాజు, కుంచె చిన్న, కే విశ్వనాథం, కే నాగేశ్వరరావులు కోరారు.

153 మందికి వైద్య సేవలు

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రత్నకుమారి

అంగర రాజమ్మ కాలనీలో అంగర పిహెచ్ సి వైద్యాధికారులు డాక్టర్ పిఎన్ఎస్‌డి.రత్నకుమారి , డాక్టర్ జె.అనూజ ప్రియాంక ఆధ్వర్యంలో గురువారం 153 మందికి వైద్య సేవలు అందజేశారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో డాక్టర్ రత్నకుమారి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలను, షుగర్ పెషెంట్లను, వద్దులకు శస్త్ర చికిత్సలు జరిపి, లేవలేని స్థితిలో ఉన్న వారి ఇంటికి వెళ్లి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన గర్భిణులు, వద్దులు, బాలింతలకు కార్యక్రమ ప్రాముఖ్యతను హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు వివరించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు పి.శేషారత్నం, పంచాయతీ వార్డు సభ్యులు, నేల సూర్య కుమార్, హెల్త్ సూపర్‌వైజర్లు పి.సురేష్, టి.మేరీమణి, ఎంఎల్‌హెచ్‌పి కె. రమాదేవి , హెల్త్ అసిస్టెంట్ వి.వెంకటేశ్వర్లు, ఎఎన్.ఎంలు జివివి.లక్ష్మి, సిహెచ్.దుర్గ, సుమలత ,ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 1ST ADDL. JUNIOR CIVIL JUDGE : TANUKU

I.A.285/ 2022 IN O.S.218/2022

Between:-
Pettitionor / Plaintiff : కొరకూటి రామదాసు
మరియు
Respondants / Defendants : G.Siva Ramakrishna and Others

Pettitionor / Plaintiff : తరఫున వేయించిన ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై నెంబరు గ్రంధములో ప్రతివాది చనిపోయినందున వారి వారసులు 2 టు 4 రెస్పాండెంట్లుకు నోటీసులు అమలుకాని కారణంగా, సదరు నోటీసులు అందు నిమిత్తం శ్రీ కోర్టువారి ఉత్తర్వులపై Substitute Service గా ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా - సదరు గ్రంధములోని పిటీషను ఐ.ఏ.నెం.285/2022 నందు రెస్పాండెంట్లు అయిన ఆర్-2-గన్ని అనిత, భర్త : శివరామకృష్ణ, ఈ.టి.వి.రాజు యింటి వెనుక వీధి, వెంకటనారాయణ నగర్, పాలంగి, ఉండ్రాజవరం, తూ.గో.జిల్లా వారికి మరియు ఆర్-3-గన్ని మోహిత్-తండ్రి : శివరామకృష్ణ, 4 సం.లు, మైనరు, ఆర్-4-గన్ని బాబు, తండ్రి ; శివరామకృష్ణ, 1 సం., మైనరు, 3, 4 రెస్పాండెంట్లు మైనర్లు అయినందున గార్డియన్ తల్లి 2వ రెస్పాండెంటు గన్ని అనిత, భర్త : శివరామకృష్ణ, పాలంగి వారు ది.20-02-2023 సం.రం. తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం.10-00 లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారాగా గాని హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

ఇట్లు
K.S.Venkateswarlu, Advocate
For Pettitionors / Complainant
Tanuku, Cell : 9133 39 19 21

Tanuku
Date : 13-02-2023

గ్రామ పంచాయతీ కార్యాలయం - కరవాక

బహిరంగ వేలం నోటీసు తేది.16-02-2023

ది.22-02-2023 సంవత్సరం తేదీ బుధవారం ఉదయం గం॥11:00లకు కరవాక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మరియు చైర్మన్ కరవాక ఓడల రేవు జాయింటు కమిటీ వారిచే కరవాక ఓడల రేవు జాయింటు రేవు వద్ద ది.01-02-2023 నుండి 31-03-2023 వరకు అనగా రెండు నెలల కాలమునకు రేవులో రుసుములు వసూలు చేసుకొనే హక్కునకు బహిరంగ వేలం వేయబడును. కావున బహిరంగ వేలంలో పాల్గొనదలసిన వారు షరతులకు ఇతర వివరములకు కరవాక గ్రామపంచాయతీ వద్ద కార్యాలయం పని చేయు సమయములో వచ్చి తెలుసు కొనగలరు.

ముఖ్య షరతులు:
1) ధరావత్తు రూ.50,000/-లు
2) మోతుబరి సర్టిఫికేట్ రూ.2,00,000/- విలువ గల మోతుబరి సర్టిఫికేట్ శ్రీ మండల తహశీల్దార్ వారిచే జారిచేయబడినది దాఖలు చేయుచూ టైటిల్ డీడ్ దాఖలు చేయవలెను.
3) లైసెన్సు మరియు పర్మిషన్ కలిగిన బోట్లు, లైఫ్ జాకెట్లు కలిగి యుండవలెను.

సం/- శ్రీ యన్.వెంకటేశ్వరరావు, కార్యదర్శి, గ్రామ పంచాయతీ కరవాక
సం/- శ్రీ రేకాడి సత్యనారాయణ, సర్పంచ్, మరియు చైర్మన్, ఓడల రేవు జాయింట్ కమిటీ కరవాక

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 359 OF 2015

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 13-3-212/6, Cherla Road, Bhadrachalam, Town, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Bhanavam Raghunatha Reddy & 3 Others
To
Opponent No.2. Mangu Vijay Bhaskar, S/o. M.Veera Swamy, Age: 26 Yrs., Occ: Junior Manager, ITC-PSPD, Sarapaka, R/o. H.No. 9-247/2, Bhaskar Rao Nagar, Kodiyam Mandal, East Godhavari District.
.....OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 40,264=00 against you and others and where as the above Arbitration/Dispute is posted to 28-02-2023 for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:00 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 269 OF 2017

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 8-2-216, Kothagudem Town, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Modiam Krishna & 3 others
To
Opponent No.2. Vasam Saidulu, S/o. Ramaiah, Age: 52 years, Occ: Sales Man, G.P.C.M.S. Ltd., Kukkunoor, R/o. Velairpadu Mandal, Khammam District.
Opponent No.3. Valla Gopala Krishna Reddy, S/o. Venkata Reddy, Age: 52years, Occ: M.C.W, G.P.C.M.S. Ltd., Kukkunoor R/o. Zeedigumpa, V. R. Puram Mandal, East Godavari District.
......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 70,663=00 against you and others and where as the above Arbitration/Dispute is posted to 28-02-2023 for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:00 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

మహారాజశ్రీ సోంపేట ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 63/2020

షాహు రామక్రిష్ణ -వాది
మరియు
షాహు లక్ష్మినారాయణ వగైరాలు -ప్రతివాదులు

To:
D-1: షాహు లక్ష్మినారాయణ, S/o. లేటు అర్జున్, 76 సం॥లు, కూలీ, డోర్ నెం. 14-14-3, స్టీల్ వెల్‌పేట, రామచంద్రపురం, అంబేద్కర్ కోనసీమ జిల్లా (పాత పేరు తూర్పుగోదావరి జిల్లా)
D-2: షాహు స్వామి, S/o. లక్ష్మినారాయణ, 32 సం॥లు, కూలీ, -డిటో-
D-3: పాణిగ్రహి కామాక్షి, W/o. శివ, వంట పని మనిషి, 56 సం॥లు, గడియారం స్తంభం దగ్గర, విశాలాంధ్ర సంధు ప్రక్కన, అమలాపురం, అంబేద్కర్ కోనసీమ జిల్లా (పాత పేరు తూర్పుగోదావరి జిల్లా)
D-4: షాహు రూపిక, D/o. రామనాథ్ (లేటు), ఉద్యోగి, 35 సం॥లు, C/o. లక్ష్మినారాయణ, డోర్ నెం. 14-14-3, స్టీల్ వెల్‌పేట, రామచంద్రపురం, అంబేద్కర్ కోనసీమ జిల్లా (పాత పేరు తూర్పుగోదావరి జిల్లా)
D-5: వడ్డి రేణుక, W/o. మోహన్, D/o. రామనాథ్, -డిటో-
D-6: షాహు సాయినాథ్, S/o. లేటు రామనాథ్, 24 సం॥లు, కూలీ, -డిటో-

ప్రకటన

పై నెంబరు దావాలో పైన ప్రతివాదులైన మీ హాజరు కొరకు కోర్టు మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా నోటీసులు పలుమార్లు పంపినను పుచ్చుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తప్పించుకు తిరుగుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు కొరకు **తే. 27-02-2023వ తేదీకి వాయిదా** వేసి ఈ పేపర్ ప్రకటన మూలంగా నోటీసులు జారీ చేసియున్నారు. అందువలన ఈ ప్రకటన మూలంగా తెలియజేయునది ఏమనగా పై తెలిపిన తేదీన పై కోర్టు నందు **ఉదయం 10.30 గంటలకు** స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనిపక్షంలో శ్రీ కోర్టు వారు ఎటువంటి ఆక్షేపణలు లేవని భావించి మీకు పరోక్షంగా దావా తీర్మానించబడునని తెలియజేయుచున్నాము.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

సోంపేట
తేది.10-02-2023
జి.ఎస్.శైలేంద్ర
అడ్వకేట్, సోంపేట

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 122 OF 2018

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 13-3-212/6, Cherla Road, Bhadrachalam, Town, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Buchi Vijay Kumar & 3 others
To
Opponent No.1. Buchi Vijay Kumar, S/o. Sathish Rao, Age: 30 years, R/o. Q.No. D-44, GMR Polytechnic College, Yettapaka Mandal, East Godavari District.
Opponent No.2. Buchi Satish Rao, S/o. Jogan Rao, Age: 52 years, Occ: Attender, Games Boy, GMR Polytechnic College, Yettapaka, R/o. Q.No. D-44, GMR Polytechnic College, Yettapaka Mandal, East Godavari District.
Opponent No.3. Inturi Subba Rao, S/o. Eliah, Age: 54 years, Occ: Attender, Games Boy, GMR Polytechnic College, Yettapaka, R/o. Q.No. D-39, GMR Polytechnic College, Yettapaka Mandal, East Godavari District.
Opponent No.4. Gajula Nagaraju, S/o. Saidulu, Age: 24 years, Occ: Office Sub Ordinate, RLU (Rural Line Stock Unit) Nandigama, Bhadrachalam(M), Veterinary Department, R/o. H.No. 1-47, NSP Quarters, Kankanpeta, Kalluru Mandal, Khammam District.
......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs.11,499=00 against you and others and where as the above Arbitration/Dispute is posted to 28-02-2023 for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:00 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.